"ఇవాళ చినబావ వస్తాడు" కళ్లు తెరవకుండానే అనుకుంది ఊర్మిళ. ఆ తలపే ఏదో మత్తుకలిగిస్తోంది. రఘు గురించి వూహించుకుంటూ కదలకుండా పడుకుంది.

తెల్లవారుతూంది. చల్లని గాలులు వీస్తున్నాయి. పక్షుల కిలకిలా రావాలు. దూరంగా వున్న దూళ్ళపాకలోని ఆవుల అంబారవాలు సందడిగా వినిపిస్తున్నాయి. తోటలోని ప్రతి చిన్న శబ్దమూ మధురమైన సంగీతంలా వినిపిస్తూంది ఊర్మిళకి.

మెల్లగా కళ్లు తెరచింది. ఆకాశం ఎంతో దగ్గిరగా వున్నట్టుంది. తూర్పుదిక్కు ఎర్ర రంగు క్రొత్తరోజుకి ఆహ్వానం పలుకుతోంది. ఆకాశంలో మారుతున్న అందమైన రంగులని వింతగా చూస్తూ తన్మయత్వం పొందింది ఊర్మిళ.

"ఈ రోజు నా జీవితం మళ్ళీ ప్రారంభమౌతుంది" అనుకుంది. "అంటే మధ్యలో చచ్చిపోయానా?"-ఆ ఆలోచనతో తనలో తనే నవ్వుకుంది.

ప్రక్కకి తిరిగి చూస్తే అత్తమంచం ఖాళీగావుంది. రంగనాథం మాత్రం తన మంచంమీద ఒకమూల ముడుచుకు పడుకున్నాడు.

"నేను వెళిపోతే రంగడు ఒక్కడూ ఒంటరిగా యిక్కడ వుండిపోగలడా!" అనుకుంది ఊర్మిళ. ఆ భావం రాగానే మనసు వ్యధతో నిండిపోయింది.

"ఒక్క ఏడాదే కదా! తర్వాత నా దగ్గరకి వచ్చేస్తాడు." అనుకుంది తిరిగి. అయినా మనసుకి అంత వూరట కలగలేదు.

చాలాసేపు అలాగే పడుకుంది ఏదో ఆలోచిస్తూ.

తెల్లగా తెల్లవారుతూండటం చూసి లేచింది ఊర్మిళ. రంగనాథం దగ్గరకి వెళ్ళి, వాడి చిన్న చెయ్యి తన చేతులలోకి తీసుకు ముద్దుపెట్టుకుని, డాబామెట్టుదిగి క్రిందికి వచ్చింది.

ముందు వాకిలితుడిచి, కళ్ళాపి జల్లుతోంది వీరమ్మ.

"వీరమ్మా. నీళ్ళువత్తుగా జల్లు. యివ్వాళ నేను ముగ్గువేస్తాను" అని ఊర్మిళ లోపలకి వెళ్ళి, ముగ్గుబుట్ట తెచ్చింది.

పేడనీళ్ళు కల్లాపి చల్లుతున్న వీరమ్మని చూస్తూ అరుగుమీద కూర్చుంది. వీరమ్మ చీరపైకి ఎత్తికట్టి, పమిటచెంగు నడుంచుట్టూ తీసి ముందు బొడ్డుదగ్గర దోపి, చకచక పనిచేస్తోంది. రెండుకాళ్ళూ కలిసినప్పుడల్లా బరువైన వెండికడియాలు ఒక

# తొలిమలుపు



కొలిపాక రమామణి

దాన్నొకటి తాకి శబ్దం చేస్తున్నాయి. పల్లటి బలిష్ఠమైన కాళ్ళు రెండు నల్లస్తంభాలలా వున్నాయి.

వీరమ్మ నాలుగేళ్ళ కొడుకు రాముడు ఇంటిముందున్న పనసచెట్టుక్రింద నిద్ర కళ్ళతో కూచుని, వాళ్ళమ్మనే చూస్తున్నాడు.

"వీరమ్మ అదృష్టం నా అదృష్టం ఒకలాంటివే...." వీరమ్మ ముఖం చూసినప్పుడల్లా అనుకుంటుంది ఊర్మిళ.

వీరమ్మ-ఆరునెలల కడుపు వేసుకుని, పనికోసం వెతుక్కుంటూ ఆ తోటకి నాలుగేళ్ళక్రిందట వచ్చింది. ఊర్మిళ అత్త జానకమ్మ జాలిపడి, పనికి కుదుర్చుకున్నారు. బిడ్డనికని, అక్కడే స్థిరపడిపోయింది వీరమ్మ. వీరమ్మ మొగుడెవరో, పెళ్ళి అసలు అయిందోలేదో ఎవరికీ తెలియదు.

"అమ్మాయిగోరూ, మీరు ముగ్గు సుకోండి" అంది వీరమ్మ, కాళీబాల్చీ, చెంబు చేత్తోపట్టుకుని.

ఊర్మిళ ముగ్గుబుట్టతో ముందుకి వచ్చింది. ఎందుకో యీరోజు అందమైన ముగ్గులతో వాకిలంతా తీర్చిదిద్దాలి అనిపిస్తోంది.

"అమ్మాయ్, నేను కాలవకి వెళుతున్నాను." అంటూ వంగి ముగ్గులు పెడుతున్న ఊర్మిళని వుద్దేశించిచెప్పి చకచక బిందెతో బయలు దేరింది జానకమ్మగారు.

ఆవిడ స్నానం చేసుకుని, తడిబట్ట కట్టుకుని బిందెతో నీళ్ళు తీసుకుని వచ్చేసరికి ఊర్మిళ యింకా ముగ్గులదగ్గిరనుంచి కదలలేదు.

ఇంకా ఎన్ని పెడతావు? లోపలికి పదమ్మాయ్. వంటిల్లు శుభ్రంచెయ్యాలి." విసుక్కుంటూ యింట్లోకి వెళ్ళింది జానకమ్మ. వెనకే, ముగ్గుచెయ్యి దులుపుకుంటూ లోపలికి దారితీసింది ఊర్మిళ.

వంటింటిలోని రాత్రి అంట్లగిన్నెలు బయట వీరమ్మకి పడేసి, అక్కడ నీళ్ళు వేసి శుభ్రంచేసి, వంటిల్లంతా తుడిచి, కుంపటి వెలిగించి, కాఫీకి నీళ్ళు పడేసింది.

కాఫీ డికాషనువేసి, పాలుకాస్తూండగానే, డాబామీద నించి రంగనాధం దిగాడు.

"రంగా తొందరగా ముఖం కడుక్కొని వస్తే గ్లాసుతో పాలిస్తాను" అంది ఊర్మిళ.

రంగనాధం వచ్చి కుంపటిదగ్గిర కూర్చున్నాడు.

"నాకు కాఫీ యిస్తేనే, ముఖం కడుక్కుంటాను." బుంగమూతి పెట్టాడు రంగడు.

"కాఫీ మంచిది కాదుబాబూ. నా అంత పెద్దయ్యాక కాఫీ త్రాగుదువుగాని, ఇప్పుడు పాలే తాగాలి." అంది లాలింపుగా ఊర్మిళ.

మరి రాముడికి కాఫీ యిస్తావేం, వాడు నీ అంత పెద్దవాడేంటి?" రెట్టించాడు రంగడు.

వెనక పెరట్లో రాముడూ, వాళ్ళమ్మ గ్లాసులు పట్టుకుని కాఫీ కోసం కాచుకుని కూర్చున్నారు. రాముడు రంగనాధం కంటె నాలుగు నెలలు చిన్న.

"సరే యిస్తా." అంది ఊర్మిళ పాలని కుంపటి మీదినించి దింపుతూ-

రంగనాధం యింకా అలాగే కదలకుండా కూర్చున్నాడు. వాడికి ఊర్మిళమాటలలో నమ్మకం కుదరలేదు.

"మరి తొందరగా ముఖం కడుక్కొనిరా, కాలవకి స్నానానికి తీసుకువెడతాను" అంది ఊర్మిళ కాఫీ కలుపుతూ.

"రాముడూ వస్తాడునాతో" అంటూ రంగనాధం పెరట్లోకి పరిగెట్టాడు.

వాడటు వెళ్ళగానే, గ్లాసునిండా పాలు వంచి, పైనమాత్రం కొద్దిగా డికాషనువేసి, రంగడికి కాఫీ తయారుచేసింది ఊర్మిళ.

అత్తకి కుంపటి దగ్గిరే పెద్ద గ్లాసులో కాఫీ ఎత్తిపెట్టి వీరమ్మకీ, రాముడికీ కాఫీ పోసి, తనూ తాగింది.

రంగనాధానికో తువ్వాలు, బిందె, చెంబూ, సబ్బూ తీసుకుని కాలవకి బయలుదేరింది ఊర్మిళ. రంగనాధం, చిన్న గోచీపెట్టుకుని రాముడూ వెనకే వచ్చారు.

జానకమ్మగారింటి నుంచి కాలవ ఓ పదిగజాల దూరంలోవుంది. వారి విశాలమైన ప్రహరీగోడ వెనకవైపు తలుపు తెరుస్తే కాలవకి చేరుతారు. కాలవచుట్టూ పెద్దపెద్ద వృక్షాలు వున్నాయి. కాలవలో స్నానం చేసేవాళ్ళు పైవారికి కనిపించరు. వారి యింటి వెనుకకాలవ యింటి కామందులకే ప్రత్యేకం. పైవారు ప్రవేశించడానికి అనుమతిలేదు.

రంగనాధానికి, రాముడికీ చల్లటినీటిలో ఎంతసేపు స్నానం చేసినా తృప్తిలేదు. ఊర్మిళ చివరికి వారిద్దరినీ బలవంతానపైకి లాగి, యింటికి పంపింది.

కాలవనీళ్ళని కెలికివెయ్యడంతో, అడుగునున్న మట్టికలిసి అశుభ్రంగావున్నాయి నీళ్ళు. ఊర్మిళ బట్టలు వుతుక్కునే నల్లబండమీద కూచుంది-నీళ్ళు తేరగానే స్నానం చెయ్యాలని.

ఎటో చూస్తూ పరధ్యాన్నంగా వున్న ఊర్మిళ పెరటితలుపు చప్పుడికి వులిక్కిపడితిరిగిచూసింది. రఘునాధం నవ్వుతూ ముందుకువచ్చాడు. రఘుని చూడగానే ఊర్మిళ ముఖం ప్రపుల్లమైంది. నవ్వింది.

"ఏమిటి ఉషాదేవిలా కూర్చున్నావు?" అన్నాడు రఘు మెట్లమీద కూర్చుంటూ.

"నీ కోసమే చూస్తున్నాను, చినబావా అంది" ఊర్మిళ, వుత్సాహంగా కాళ్ళని నీళ్ళలో ఆడిస్తూ.

"గుమ్మం దగ్గిరే ఎదురు వస్తావనుకున్నాను. నీకోసం యిల్లంతా వెతికాను తెలుసా?" రఘు నిష్ఠూరంగా అన్నాడు.

"నువ్వు వచ్చేలోగా స్నానం ముగించేసుకోవాలనుకుని, ఆదరా బాదరావచ్చాను కాలవకి. అయిందికాదు."

రఘునాధం ఊర్మిళనే చూస్తూ కూర్చున్నాడు. ఊర్మిళ సిగ్గుతో అటు, ఇటు కదిలింది.

"ఏమిటి చూస్తున్నావ్? ఏమైనా మాట్లాడు" అంది చివరికి.

"నేను తెచ్చిన పట్టుచీరలో నువ్వు ఎలా వుంటావో వూహించుకుంటున్నాను" రఘు చిలిపిగా అన్నాడు. కళ్ళు చికిలిస్తూ.

ఊర్మిళ కళ్ళు సంతోషంగా మెరిసాయి

ప్రతాప్ పబ్లికేషన్స్
మాచవరం · విజయవాడ-4

నూతనంగా సమర్పించు
5 మంచి నవలలు

1. ఎందరో భర్తలు!
2. హనీమూన్
3. మహామేధావి
4. నిప్పులాంటి మనిషి
5. లేడీ టైపిస్ట్

ఒకో నవల వెల: 5/-
రచన రావి శ్రీమన్నారాయణ
మరింకే ప్రచురణకర్త ఇవ్వలేని భారీ గెటప్, ఇలా కొద్ది మంది రచయితలు మాత్రమే వ్రాయగలిగిన చక్కని ఇతివృత్తాలు....

పాఠకులకు ప్రత్యేకం
ఒక నవలయితే 4-00
కోరుకున్న ఏ మూడు నవలలు యినా రు.10/- మాత్రమే!
పోస్టు ఖర్చులు మేమే భరిస్తాము!

మంచి పుస్తకాలు చదవాలనుకునే వారికి ఈ చౌక ధరలలో ఇది మంచి అవకాశం
నేడే వ్రాయండి!

ఒక్క-క్షణం. కాని మరుక్షణమే కళ్ళలో భయం వ్యాపించింది.

రఘు మార్పు గమనించాడు. కాని గమనించనట్టె ముందుకు వంగి ఉత్సాహంగా చెప్పాడు. "ఎట్టుచీరకి సరిపడ్డ గాజులు తెచ్చాను. మరి రాత్రి ఎలా తయారవుతావో? మల్లెపూలు జడనిండా పెట్టుకోవాలి పట్నంలో ఒక్క-జడ వేసుకుంటే ఒప్పుకోనమ్మాయ్! రెండు జడలు నీకు బాగుంటాయి, చిన్నగాకూడా కనిపిస్తావు."

రఘులోవున్న వుత్సాహం ఊర్మిళలో లేదు. అతనిమాటలు వింటూ అయోమయంగా నీళ్ళల్లోకిచూస్తూ కూర్చుంది కాస్సేపు.

"ఇంకేమైనా చెప్పుబావా! పట్నంలో యింత చక్కటి కాలవలు వుండవుకదూ?" ఊర్మిళ మెల్లిగా అంది.

"కాలవలెందుకు!- పెద్ద సముద్రమే వుంటే! బీచిలో కూచుని. ఎగిరిపడే తెల్లని కెరటాలనిచూస్తూ ఎన్నిరోజులైనా కూర్చోవచ్చు ఊర్మిళా. సాయంత్రం ఎంతోమంది జంటలుగావస్తారు. మనిద్దరం చెట్టాపట్టాలు వేసుకుని యీ కొసనించి ఆ కొసదాకా తిరిగినా అడిగేవాళ్ళు వుండరు. వెన్నెల రాత్రులలో బీచిలో పడుకుని కెరటాలమీద వయ్యారంగా వూగే వెన్నెల చూడవచ్చును. నీళ్ళల్లో కాళ్లు తడుపుకుంటూ. పెద్దకెరటంవస్తే వెనక్కి-, చిన్న కెరటంవస్తే ముందుకీ పరిగెడుతూ, నీళ్లతో ఆడుకోవచ్చును"- సముద్రాన్ని యింకా వర్ణిస్తున్నాడు రఘు.

ఊర్మిళ మనసులోనే ఆ మహాసాగరం అందాలు, తామిద్దరూ సాగర తీరాన్న గడపబోయే మధురమైన జీవితం తలుచుకుంది. కళ్ళలో స్వప్నాలు కదలాడేయి. పెదవుల మీద చిరునవ్వు చిందులాడింది.

"ఇక్కడినించి బయటపడాలి బావా! ఎన్నాళ్ళీ బ్రతుకు? ఏ మార్పూలేదు. ఏసరదా లేదు. నా కిప్పుడు యిరవైరెండేళ్లు. చచ్చిపోయేదాకా యిక్కడే, యిలాగే మోడులా గడపాలంటే భయంగా వుంది బావా! నా జీవితంలో ఏ కోరికతీరింది? ఏముచ్చట తీరింది? చివరికి సినిమా చూడాలన్నా ప్రళయం సృష్టించుకోవడమే. ఇదొక అందమైన చిన్నజైలు. అత్తకి సాయం చేస్తూ. రంగడిని పెంచుతూ- యింతేనా జీవితమంటే? ఏ పాపం చేశానని నాకీశిక్ష! భగవంతుడికి నామీద ఎందుకింతకక్ష!"- ఊర్మిళ వుద్రేకంగా మాట్లాడి చివరికి రెండుచేతులలో ముఖం దాచుకుని వెక్కి-వెక్కి- ఏడ్చింది.

రఘునాధం గబుక్కు-న ముందుకువచ్చి ఊర్మిళ ప్రక్క- నిలబడ్డాడు. ముందుకు వంగి ఆమె తలమీద అనునయంగా ఒక చెయ్యివేసి, రెండో చేత్తో ఊర్మిళ చేతులు కళ్ళముందునించి వెనక్కి- తీసాడు.

"ఛ, వూరుకో ఊర్మిళా! ఇంక నీ యీ జీవితమంతా పాతకథ అయిపోతుంది. అది మరచిపో. క్రొత్త జీవితాన్ని మొదలు పెడదాం. క్రొత్తబాటవెంట యిద్దరం నడుద్దాం, నందనవనాలు సృష్టించుకుందాం. నీకు దేశమంతా చూపిస్తా. కాశ్మీరులో బోటు షికారుచేద్దాం! ఆగ్రాలో తాజ్ మహల్ చూద్దాం! నీలగిరి కొండలలో విహారిద్దాం"- రఘునాధం క్రొత్తజీవితం ఊర్మిళముందుపరిచి పెడుతున్నాడు. ఊర్మిళ ఏడుపుమాని శ్రద్ధగా వింటోంది- తనవునికి మరచిపోయింది.

"అమ్మాయిగోరూ! పెద్దమ్మగోరు రమ్మంటున్నారు" వీరమ్మగొంతుక ఖంగుమని మ్రోగి, యిద్దరూ వులిక్కి-పడ్డారు. ఊర్మిళ కంగారుగాలేచి ప్రక్క-కితిరిగి చూసింది. వీరమ్మవిసవిసనడిచి యింట్లోకి వెళిపోతూంది.

"బావా నువ్వింక యింట్లోకివెళ్లు. నేను ఒక్క- మునుగు మునిగివస్తాను" ఊర్మిళ తత్తరపాటుతోలేచి, కాలవలో మునిగింది.

"మధ్యాహ్నం నీ గదికి వచ్చి చీర యిస్తాను" రఘు అయిష్టంగానే యింట్లోకి నడిచాడు.

## 2

"ఉంటావా కొన్నిరోజులు? ఎన్నాళ్ళు మకాం యిక్క-డ?" జానకమ్మ రఘుని ప్రశ్నించింది. అతనికి యిష్టమైన గుత్తి వంకాయ కూర, పప్పుపులుసు, కొబ్బరి పచ్చడీ వేసి. దగ్గిర కూర్చుని వడ్డిస్తోంది ఆవిడ. రఘు ప్రక్క-నే రంగడికి కంచంలో

అన్నం కలిపి పెడుతూ కూచుంది ఊర్మిళ.

"ఇక్కడే వుంటానమ్మా. మిమ్మల్ని వదిలి ఎక్కడికిపోతాను?" చిన్నగా నవ్వుతూ అన్నాడు రఘు.

జానకమ్మ మౌనంగా కూచుంది కాసేపు. మెల్లగా విసనకర్ర పుచ్చుకొని రఘుకి విసురుతోంది.

"ఏమో నాయనా! నా దిగుల్ని కాని, ఈ రోజులలో మనందగ్గర వుండి యింటి కోకపోతే పనులు జరగవు. నీకు యిక్కడ కాలు నిలవదు. ఒక్కొక్కలు పట్నంలో ఒక్కొక్కలు యిక్కడ, పెద్దవాడు అటే అయి పోయాడు. మవ్వేమో యిల్లు పట్టకుండా తిరుగుతున్నావు. నాకు అయోమయంగా వుంది" జానకమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ గుత్తో తుడుచుకుంది.

"అన్నం పెడుతూ కళ్ళనీళ్ళు పెట్టుకోకమ్మా. నాకు కష్టంగా వుంటుంది. నీకు ప్రతిదానికీ భయమే. అన్నీ సర్దుకుం టాయి" రఘు చికాకుపడ్డాడు.


జానకమ్మ యింక నోరు తెరవలేదు. ఊర్మిళ అత్త-బావలమధ్య జరుగుతున్న సంభాషణ మౌనంగా వింటూ కూర్చుంది.

రఘు భోజనం ముగించుకుని బయటకు వెళ్ళగానే జానకమ్మ ఊర్మిళనుద్దేశించి అంది-"వీడికేమో మనసు ఏదీ పట్టదు. నేనైతే రాక్షసిలా కోటంతా చూసుకుంటున్నాను. నా తరవాత నువ్వు ఎలా చేసుకుంటావో? ఆడకూతురివి. ఎలా నిర్వహించుకుంటావో, నా దిగులంతా నీకోసమే."

ఊర్మిళ అత్త మాటలకేమీ సమాధానం చెప్పలేదు. తలవంచుకుని ఎంగిలి కంచాలు ఎత్తి పేరట్లోకి తీసుకువెళ్ళింది.

తను భోజనంచేసి, వీరమ్మకీ, పక్కన యిద్దరు పనివాళ్ళకీ అన్నాలుపెట్టి, పడమటింటివైపు తన గదిలోకి వెళ్ళి కూచుంది ఊర్మిళ. రంగడు పైన రాముడితో ఆడు కుంటున్నాడు.

ఊర్మిళకి ఏమీ తోచలేదు. చాపపరుచుకుని, గోడకి జేరబడి, గుమ్మంలోంచి బయటికి చూస్తూ కూర్చుంది. పక్కనే బీరువాలలో రఘు పట్నంనుంచి తెచ్చిన పుస్తకాల దొంతరలు వున్నాయి. అవన్నీ రెండుమూడుసార్లు చదివేసినవే. అయినా




తిరిగి రోజూ ఒక పుస్తకం చదవడం అలవాటు ఊర్మిళకి. ఈ రోజూ ఒళ్ళో పుస్తకమున్నా, కళ్ళుమాత్రం ఎక్కడో శూన్యం లోకి చూస్తున్నాయి.

రఘు చేతిలో పేకట్ పట్టుకువచ్చాడు. అతన్నిచూసి కూడా ఊర్మిళ చలనరహితంగా కూర్చుంది.

"ఏం అలా కూర్చున్నావ్?" రఘు గుమ్మంమీద కూర్చుంటూ అడిగాడు.

"ఎందుకు బావా అత్తతో అలా చెప్పావ్?" అంది ఊర్మిళ.

"ఎలా?"

"అదే కోటలోనే వుండిపోతానని!"

లేకపోతే? లేదమ్మా యీ రోజే నేనూ, ఊర్మిళా పట్టణానికి వెళ్ళిపోతున్నాం. అక్కడే వుండి పోతాం అని చెప్పనా?" రఘు రెట్టించాడు.

"మనం వెళ్ళిపోయాక అత్త చాలా బాధపడుతుంది" నొచ్చుకుంటూ అంది ఊర్మిళ.

"పో నీ వెర్రిదానా! వీళ్ళుబాధపడతారనీ, వాళ్ళు బాధపడతారనీ మన జీవితాలని నాశనం చేసుకుంటామా? పైవాళ్ళకోసం మన సుఖాలన్నీ వదులుకోలేముకదా?" అన్నాడు రఘు సిగరెట్ వెలిగించుకుంటూ.

"ఏమో బావా, నా మనసు ఒకలా స్థిరపరుచుకోలేకుండా వున్నాను. ఇన్ని రోజులనుంచి ఆలోచిస్తున్నా. నా మనసు యింకా అటూ, యిటూ వూగుతుంది. ఏది మంచో, ఎలా చెయ్యాలో తెలియటంలేదు"

"అలా ఆలోచిస్తూ కూర్చో. పుణ్య కాలం గడిచిపోతుంది. ఎవరికోసమీవ్యర్థ త్యాగం? ఎందుకు నివ్విలా యిక్కడ మోడులా జీవితాన్ని గడిపివెయ్యాలి?" రఘు కోపంగా మాట్లాడాడు. ఊర్మిళ సమాధానం చెప్పలేదు. అతని మాటలు మననం చేసుకుంటోంది.

"ఇవన్నీ మనం పూర్వం చర్చించినవే కదూ ఊర్మిళా! మళ్ళీ తిరగతోడుతావు ఎందుకు? మంచో, చెడో ఏదోఒక నిర్ణయానికి వచ్చావు. స్థిరంగా కట్టుబడివుండు" ఊర్మిళ యింకా మౌనంగానే వుంది.

"నన్ను నిరాశపరచకు ఊర్మిళా. ఎన్నో వూహించుకుంటు వచ్చాను- చేదు జీవితాన్నే అనుభవించిననీకు, జీవితంలోని తీపినంతా రుచి చూపిద్దామనుకున్నాను. నీగురించి రంగురంగుల కలలు కన్నాను. ఎన్నో ఆశలతో వచ్చాను. అన్నీ వమ్ము చెయ్యకు"- రఘు మాటలు ఎంతో ఆప్యాయంగా వున్నాయి.

ఊర్మిళ కళ్ళువిప్పి రఘు వేపు

చూసింది. రఘుకళ్ల ప్రాధ్ధేయపడతున్న ట్లు
వున్నాయి.

ఊర్మిళ ఒక నిశ్చయానికి వచ్చిన ట్లు
తల ఆడించింది.

"నీతో వచ్చేస్తాను బావా'' అంది చి వ
రికి.

''అదీ అలా వుండాలి' అంటూ సం తో
షంగా చేతిలోవున్న పాకట్ విప్పాడురఘు.

ఊర్మిళ కళ్లు జిగేలుమన్నాయి. ఎఱ్ఱ ని
పట్టుచీర, పెద్ద జరీఅంచుతో మె రి సి
పోతూంది.

''ఎలావుంది?'' అన్నాడు రఘు. చీ ర
ఊర్మిళఒళ్ళోకి విసురుతూ.

''బాగుంది''అంది ఊర్మిళ చీర మె త్త
దనాన్ని చేత్తోతాకి చూస్తూ,

"నువ్వు కట్టుకుంటే యింకా బాగు
టుంది''

ఊర్మిళకి ఎందుకో మళ్ళీభయంవేసింది.

''ఎవరేనా చూస్తారు బావా నువ్వు
యిక్కడనించి వెళ్ళిపో'' అంది లేచి ను
చుంటూ.

అమ్మలాగే నీకూ అన్నింటికీ భయం
అంటూ లేచాడు రఘు.


గుమ్మం దా టి న వా డ ల్లా, మ ళ్ళీ
ఊర్మిళవేపు తిరిగి అన్నాడు. "చెప్పడ
మరచిపోయాను రాత్రి పన్నెండు గంటల
మనప్రయాణం. సిధ్ధంగా వుండు. గ
లోనేవుండు. తీసుకు వెళతాను. బంగనప
తోటమలుపు దగ్గిర మనకోసం బం
సిధ్ధంగా వుంటుంది.''

రఘు వెళ్ళిపోయాడు. ఊర్మిళ కం
రుగా చీర పుస్తకాలు వెనకదాచి, గ
బయటకువచ్చింది. మిట్టమధ్యాహ్నంఎం
తీక్షణంగా వుంది. చెట్లక్రింద ఆ డు కు
టున్న రంగడిని, రాముడినీ పిలిచింది.

రంగడూ, రాముడూ చేతులు వెనక్కి
పెట్టుకువచ్చారు.

''ఏమిటా చేతులలో? పచ్చి మామి
కాయలేనా? తినవద్దని చెప్పానా? ఆకాయల
పారేయండి. ఊర్మిళ పిల్లలిద్దరిమీద వు
ముతూ ముందుకు వచ్చింది.

రంగడూ, రాముడూ చ టు క్కు న
దూరంగా పారిపోయారు. ఊర్మిళకి అం
నంతదూరానికి పారిపోయారు. రాముడ
చెట్టుప్రక్కనుంచి తలమాత్రం ముందుక
పెట్టిచూస్తూ కొంటెగా నవ్వుతున్నాడు.




ఊర్మిళ కోపంగా, అసహనంగాచూస్తూ
నుంచుంది. కాని కొంతసేపటిలోనే ఆమె
కోపం, ఆశ్చర్యంగా మా రి పో యి ం ది.
రాముడు నవ్వుతూవుంటే అచ్చు రఘు
నవ్వుతున్నట్లేవుంది.

"ఈరోజు అందరిలో,అన్నివస్తువులలో
నాకు రఘే కనిపిస్తున్నాడేమిటి? ఇంతమతి
భ్రమణం ఏమిటి?''—ఊర్మిళ త న లో
తనే నవ్వుకుంది.

ఊర్మిళ రంగడిని లాలించి తనగదికి
పిలుచుకువచ్చి, పక్కన పడుకోబెట్టుకొంది.
రాముడిని వీరమ్మదగ్గరకి పంపించింది.

రంగడు నిమిషంలో నిద్రపోయాడు.
కాని ఊర్మిళ యి టి చూరుని చూస్తూ,
కళ్లు తెరుచుకు కాలం గడిపేసింది. అంతు
లేని ఆలోచనలు, ఆశలు, భయాలు,ఎన్నో
ఆమెచుట్టూ పరిభ్రమించాయి.

ప్రొద్దువాలుతూండటంచూసి, ఒక స్థిర
నిర్ణయానికి వచ్చినట్టు ఒక్క వుదటున
లేచింది. ఆమెలో ఒక తెగింపు వచ్చింది.
ఇంటిపనులు ముగించుకుని, రంగడిని తీసు
కువెళ్ళి, వాడికి స్నానంచేయించి తనూ
స్నానం చేసివచ్చింది. అప్పటికే పెరటి
లోని అరవిచ్చిన మల్లెపూలని కోస్తోంది,
వీరమ్మ.

రో జూ సాయంత్రం మల్లెపూలుకోసి,
డాబామెట్లుమీద కూర్చుని, మాలకట్టి దేముడి
పటాలకి అలంకరించడం ఊర్మిళకి అల
వాటు. వీరమ్మకూడా పూలుకోసి, ఊర్మిళ
మాలకడుతూవుంటే, క్రి ం ది మె ట్టు మీ ద
కూర్చుని కబుర్లు చెపుతుంది.

ఈ రోజూ ఊర్మిళా, వీరమ్మ డాబా
మెట్లమీద కూర్చున్నారు. కాని రోజులా
వీరమ్మ "అమ్మడుగోరూ అని ఏవోకబుర్లు
చెప్పడంలేదు. మౌనంగా ఏదో ఆలోచిస్తూ
కూర్చుంది.

ఊర్మిళ మాలకడుతూ, ఎదుట, పడ
మటి కొండలపై మెరుస్తున్న సా య ం
సంధ్యను చూస్తోంది. చెట్ల ఆకులలోంచి
దూసుకువచ్చిన ఎర్రటిఎండ. తోటమధ్య
బాటపై రేగిన గో దూ ళి తో కలిసిపోయి
వింతభ్రాంతికలిగిస్తోంది. ఊర్మిళఎదురుగా,
స్వర్గానికి దారిలావున్న తిన్నని బాటని
చూస్తూ కూర్చుంది. బంగనపల్లి మామిడి
తోటదగ్గిర మలుపు తిరిగిందిబాట-మలుపు
తర్వాత ఏముంది?

తన ఆలోచనలో ము ని గి పో యి న
ఊర్మిళ చాలా సేప టి వ ర కూ వీ ర మ్మ
మౌనాన్ని గమనించలేదు. గమనించగానే
ఆశ్చర్యపోయింది.

"వీరమ్మా ఏం అలా వున్నావ్?ప్రశ్నిం
చింది ఊర్మిళ.

''ఏంలేదమ్మా'' అంది వీరమ్మ ఎటో
చూస్తూ.

నిశ్శబ్దంగావున్న వీ ర మ్మ ని చూ స్తే
జాలివేసింది, ఊర్మిళకి. వీరమ్మతనలాంటి
దురదృష్టవంతురాలే. ఈ రో జు త ను
ధైర్యంగా, రఘు చేయూత తీ సు కు ని,
అదృష్టాన్ని వెతుక్కోవాలను కుంటూంది.
తనకి రఘు వున్నాడు. మరి వీ ర మ్మ కి?
వీరమ్మ జీవితం యింతేనా? అ డ వి లో
పూసినా పువ్వులా, నూతిలో విరసిన కలు

వలా యీ తోటలోనే తెల్లవారిపోతుందా? తనకి పట్టబోతున్న అదృష్టం, దగ్గరకి వస్తున్న నూతన జీవితం వీరమ్మకి కొరతగానే మిగిలిపోతున్నాయని తలచగానే ఊర్మిళ మనస్సు వీరమ్మ పైన జాలితో ద్రవించింది.

"వీరమ్మా నువ్వు పట్నం వెళ్ళిపోకూడదూ?" అంది ఊర్మిళ.

"ఏముఖం పెట్టుకుని వెళ్ళనమ్మా?" అంది వీరమ్మ.

"ఏం?"

"మనువాడకుండా బిడ్డపుడితే, ఏ అమ్మ పేరెట్టుకుందమ్మా? నేనెడితే నా అమ్మా, బాబూ ఛీ అని వుమ్మేస్తారు."

ఊర్మిళకి చాలా కష్టం అనిపించింది. ఏ హృదయం లేని పురుషుడు వీరమ్మని చెరిచాడు? ఏ పాషాణుడు కన్నకొడుకుని కాలదన్నుకున్నాడు?

ఎవరాకతిమడు వీరమ్మా? ఎక్కడున్నాడు?

"ఎక్కడున్నాడని సెప్పను?" వీరమ్మ కళ్ళు తీక్షణత దాల్చాయి.

"నిమ్మ కష్టపెట్టి, నాశనం చేసి, నీ పీ వుసురుపోసుకు అతను ఎక్కడేనా ఎలా సుఖపడతాడు వీరమ్మా" ఊర్మిళ వీరమ్మని ఓదార్చింది.

"నా వుసురేసుకుని ఆడు బాగుపడిపోడమ్మా. భగమంతుడు లేడేటి? ఆడికి తగిన శాస్తి జరుగుద్ది. మాయమాటలు సెప్పి, మంత్రం యేసి, నన్ను యిట్ట సేసాడు. నా ప్రాణాలు తీసినా బాగుండు. మగనాయాళ్ళని నమ్మకోడదమ్మాయిగోరూ! నన్ను వట్టి ఎర్రిదాన్ని సేసి, కట్టపడే సాడు. నేను మాత్రం సూస్తూ వూరకుంట నేటి?"— వీరమ్మలో వీరావేశం వచ్చింది.

ఊర్మిళకి ఎందుకో భయంతో ఒళ్ళు జలదరించింది. కానితను వీరమ్మను, ఏ విధంగానూ సహాయం చేసి ఊరట కలిగించ లేదు.

"ఎవరి ఖర్మ వాళ్ళు అనుభవిస్తారు వీరమ్మా" అంది నెమ్మదిగా, మాల చేతిలోకి తీసుకుంటూ. వీరమ్మా వెళ్ళిపోయింది.

వీరమ్మకి జరిగిన అన్యాయానికి ఊర్మిళ చాలా బాధపడింది.

# 3

తోటంతా సద్దుమణిగింది. డాబా మీద జానకమ్మా, రంగడూ గాఢ నిద్రలో వున్నారు. నిద్ర నటిస్తున్న ఊర్మిళ మెల్లిగా లేచి కూచుంది. ఆకాశమంతా చిరువెన్నెల వ్యాపించింది. ఉండుండి తోటలోని మామిడి చెట్ల మీద నించి గాలి వీస్తోంది.

ఊర్మిళ లేచి, రంగడి దగ్గిర నుంచుంది కాస్సేపు. మెల్లిగా వాడి చెయ్యి తీసుకు తన పెదమలకి ఆనించుకుంది. అత్తవైపు తిరిగింది. రోజంతా పనిలో అలసిపోయిన ఆవిడ మైకం కమ్మినట్టు నిద్రపోతూంది. ఒక నిట్టూర్పు విడిచి డాబాదిగి క్రిందికి వచ్చింది ఊర్మిళ.

పుస్తకాల వెనక పెట్టిన ఎఱ్ఱచీర కట్టుకుంది. సాయంత్రం రహస్యంగా దాచిన మల్లెపూల దండ జడలో తురుముకుంది. ఎఱ్ఱగాజులు వేసుకుంది. దేముడింట్లో లక్ష్మీ విగ్రహం ముందున్న భరిణిలోంచి ఎఱ్ఱటి కుంకుమ తీసి నుదుట దిద్దుకుంది. అద్దం ముందు నుంచుని తనని తనే చూసుకుంటున్న ఊర్మిళకి ఏదో క్రొత్తగా వుంది. తప్పు చేసినట్టు వుంది. మళ్ళీ ఏదో మైమరపుగా వుంది.

తలుపు చప్పుడికి వులిక్కిపడింది, ఊర్మిళ. గుండె దడదడ లాడింది.

"నేనేలే భయపడకు" అన్నాడు రఘు దగ్గిరకి వస్తూ.

"రంభలావున్నావ్" అన్నాడు మరీ దగ్గిరకి వస్తూ.

"ఊహుం, దయచేసి దూరంగా వుండు. నన్ను ముట్టుకోకు" అంది ఊర్మిళ వెనక్కి భయంగా తగ్గుతూ.

రఘు చిన్నగా నవ్వి, "సరే లే. ఇంకెంత కాలం యీ దూరం? తయారుగా వున్నావా? బయలుదేరుదామా? అన్నాడు.

ఊర్మిళ మెల్లిగా తల వూపింది.

రఘు ముందు, ఊర్మిళ వెనకా నడిచారు. ఇల్లు వదలి బయటికి వచ్చారు.

"దొంగల్లా వచ్చేస్తున్నాం" అంది ఊర్మిళ జంకుగా. రఘు నవ్వేసి వూరుకున్నాడు. ఊర్మిళ వెనక్కి తిరిగి యింటిని చూడాలనుకోలేదు. వెనక్కి తిరుగుతే పారిపోవాలని వుండవచ్చు. రంగడు పిలుస్తున్నట్టు అనిపించవచ్చు. అత్త శాపిస్తున్నట్టు కనిపించవచ్చు.

రఘు వెనక నీడలా కదిలింది ఊర్మిళ. అలవాటు తప్పిన పట్టుచీర అడ్డుపడుతోంది. జడలో మల్లెదండ బరువుగావుంది.

"బావా" అంది వణుకుతూ ఊర్మిళ.

"భయంలేదు" అన్నాడు రఘు, చెట్ల మధ్య చీకట్లలో నడుస్తూ.

ఊర్మిళ చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు. "క్రొత్తగా ఏ పని మొదలుపెట్టినా మనిషికి భయం కలగడం సహజం" అన్నాడు ధైర్యం చెప్తున్నట్టు.

"ఈ చిరు వెన్నెలలో చేతులు పట్టుకుని రహస్యంగా వెళ్ళిపోవడంలో ఎంత ఆనందం వుంది? ముందు ముందు యీ రోజు తలుచుకుని మనం నవ్వుకుంటాం చూడు. నువ్వెంత భయపడ్డావో అన్నీ జ్ఞాపకం పెట్టుకుని నిన్ను బాగా ఏడిపిస్తాను. "అబ్బే నేనసలు భయపడలేదే!" అని దబాయిస్తావ్ నువ్వు. 'అమ్మో ఆరోజు తోట వదిలేసి రాకపోతే, నా జీవితం ఎంత నిస్సారంగా వుండేదో? అని వాపోతావు." రఘు తమాషాగా చెప్తున్నాడు.

ఎంతనడిచారో తెలియదు. దూరంగా రెండెడ్ల బండి కనిపిస్తోంది ఊర్మిళకి ధైర్యం వచ్చింది. కొద్దిగా ఉత్సాహం వచ్చింది

"ఒక్కగంట ఓపిక పడితే రైల్వే స్టేషన్ చేరతాం. మూడు గంటలకి రైలుంది. అందులో ఎక్కేమంటే—" రఘు మాటలు పూర్తి చెయ్యలేదు. "అమ్మో" అంటూ గట్టిగా అరిచాడు. చెట్టు చాటు నించి గొడ్డలితో ఎవరో రఘు శిరస్సు మీద గట్టిగా మోదారు.

రఘు అరుస్తూనే నేలకొరిగాడు. ఊర్మిళకి తల తిరిగినట్టయింది. పిచ్చెక్కినట్టయింది. అయోమయంగా అరుస్తూ యింటి వేపు తిరిగింది. నల్లటి రెండుకాళ్ళు, తెల్లటి కడియాలతో ఒక్కసారి ఊర్మిళ కళ్ళముందు కలాయిది.

ఊర్మిళ వణుకుతూ, పరుగెడుతూ ఇల్లు చేరింది. నిశ్శబ్దమైన రాత్రిలో అపశ్రుతిగా వినిపించిన ఆర్తనాదానికి. జానకమ్మ డాబా దిగి వచ్చి. అయోమయంగా ముందు మెట్ల మీద నిలుచుంది. ఆవిడ ఊర్మిళని చూస్తూనే కొయ్యబారిపోయింది.

"విధవ ముండకీ వేషం ఏమిటి?"

ఊర్మిళ స్పృహతప్పి అత్తగారి పాదాల ముందు వాలిపోయింది.

●□●